# ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం

- కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, నవంబర్ 30 : ప్రజాస్వామ్యంలో ప్రతిఒక్కరికీ ఓటు సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీనివాస్‌కాలనీలోని పద్మాలయ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నెంబర్ 100లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసిన అనంతరం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పది సంవత్సరాల కిందట ఓటు వేసేందుకు వెళ్లిన సమయంలో ఎన్నో సమస్యలతో వేశామని గుర్తు చేశారు. తాగునీరు నుంచి ఎన్నో సమస్యలతో మహబూబ్‌నగర్ ఉండేదని తెలిపారు. గడిచిన 70 సంవత్సరాల నుంచి పడిన సమస్యలను, గిప్పుడు తిరిన సమస్యలను ప్రజలు గుర్తు తెచ్చుకుంటున్నారని తెలియజేశారు. అప్పటి వలస జీవితాలను దుర్భర బతుకులను మననం చేసుకుంటున్నారని, నేడు ఎన్నో విధాలుగా అభివృద్ధి జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంను ఆగం చేయకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని ప్రజలు రాత్రి నుంచి ఆలోచన చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ చేతుల్లోకి రాష్ట్రాన్ని పెడితే ఆగమవ్వడం ఖాయమని ప్రజలు భయపడుతున్నారని తెలియజేశారు. పదేండ్లలో ఎంతో సాధించాం, మరెంతో సాధించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేసి చూపించడం జరుగుతుందన్నారు. 10వేల మందికి ఉద్యోగాలను అందించే లిథియం ఆయాన్ గిగా పరిశ్రమ లాంటివి మరెన్నో తీసుకురావడం జరుగుతుందని వివరించారు. గత ఎన్నికల కంటే ఈ ఎడాది మాకు మరింత మెజార్టీ వస్తుందని పేర్కొన్నారు. ప్రశాంతమైన మహబూబ్‌నగర్‌ను చేయడమే మా సంకల్పమని పేర్కొన్నారు.

**ఆత్మకూరులో..**

ఆత్మకూరు, నవంబర్ 30 : బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల పోలింగ్‌బూత్‌లను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.

**గురుకుంటలో ఎంపీ మన్నె**

నవాబ్‌పేట, నవంబర్ 30 : మండలంలోని గురుకుంట గ్రామంలోని 22 వ పోలింగ్ బూత్‌లో మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం గురుకుంట గ్రామానికి చేరుకున్న ఎంపీ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుచున్నారు. ఎంపీతో పాటు ఎంఎస్‌ఎన్ ఫార్మా అధినేత మన్నె సత్యనారాయణరెడ్డి, టీటీడీ బోర్డు మాజీ సభ్యులు మన్నె జీవన్‌రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ఓటు వేసి సిరా గుర్తు చూయిస్తున్న నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష



కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసేందుకు వచ్చిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్



నవాబ్ పేట : గురుకుంటలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి



ఓటు వేసిన మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్



జానంపేట గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎన్ఆర్ఐ ఈశ్వర్

## అన్ని సౌకర్యాలూ కల్పించాం

- కలెక్టర్ రవినాయక్



ఓటు హక్కును వినియోగించుకున్న మహబూబ్ నగర్ కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, నవంబర్ 30 : జిల్లా కేంద్రంలోని కలెక్టర్ బంగ్లా చౌరస్తా వద్ద ఉన్న పోలింగ్ బూత్ నెంబర్ 222లో కలెక్టర్ రవినాయక్ ఓటర్లతో సమానంగా క్యూలైన్లో నిల్చుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం కలెక్టర్ రవినాయక్ విలేకరులతో మాట్లాడుతూ మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓటర్లు ఓటు వేసేందుకు అన్ని సౌకర్యాలు కల్పించామని, ఉదయం 7 గంటలకే 835 పోలింగ్ కేంద్రాల్లో ప్రారంభమైనట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో పురుషులకు, మహిళలకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 80 యేండ్లకుపైగా వారికి, దివ్యాంగులకు హోం ఓటింగ్ అవకాశం కల్పించామని తెలిపారు.

**పోలింగ్ సరళి పరిశీలన**

జిల్లా వ్యాప్తంగా ఓటింగ్ ప్రక్రియ ఎలా కొనసాగుతుందని పర్యవేక్షించేందుకు గానూ కలెక్టర్ రవినాయక్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో కూర్చొని పోలింగ్ సరళిని ప్రత్యేకంగా పర్యవేక్షించారు. అవసరమైన పోలింగ్ కేంద్రాలకు సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా సూచనలు, సలహాలు అందించారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు లేకుండ పోలింగ్ ప్రక్రియ జరిగిందని కలెక్టర్ వివరించారు.



ఆత్మకూరు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి




మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని దొడ్డలోనిపల్లిలో క్యూలో నిల్చున్న ఓటర్లు



మక్తల్ మండలంలో క్యూలో నిల్చున్న ఓటర్లు